# ప్రజలే నా సైన్యం



- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలే మా బలగం
- మీకు అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం కల్పించండి..
- బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపించండి..
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి..
- 'నమస్తే'తో బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి జాదవ్ అనిల్ కుమార్

ఆదిలాబాద్, నవంబర్ 9(నమస్తే తెలంగాణ) : 'ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధిస్తాననే నమ్మకం ఉంది. పదేండ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ ప్రయోజనం చేకూర్చాయి. ప్రచారంలో ప్రజల నుంచి భారీ స్పందన వస్తున్నదని, అందుబాటులో ఉండే వాడిగా గుర్తించి ఓటు వేస్తామనే భరోసా ఇస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. అటవీ భూములను సాగు చేస్తున్న గిరిజనులకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయ డంతోపాటు పది శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుండడంతో మంచి స్పందన వస్తున్నది. నాయకులు, కార్యాకర్తలతో కలిసి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్తు తనను ఆశీర్వదించాలని కోరుతున్నా.' అని బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి జాదవ్ అనిల్‌కు మార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'నమస్తే'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**నమస్తే : ప్రచారం ఎలా సాగుతోంది?**

**జాదవ్ అనిల్ :** బోథ్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నా. ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన రోజునే ప్రచారం ప్రారంభించా. మండలాలు, గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తొమ్మిది మండలాల్లో బైక్ ర్యాలీలు, నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నాం. నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎంపీ నగేశ్, జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, ఇతర నాయకుల సహకారంతో ప్రచారాన్ని ఉధృతం చేశా. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

**నమస్తే : స్పందన ఎలా ఉంది?**

**జాదవ్ అనిల్:** బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోంది. గ్రామాలకు వెళ్లినప్పుడు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. డప్పు చప్పుళ్లు, పటాకులు పేలుస్తూ, నృత్యాలు చేస్తూ సందడి చేస్తున్నారు. సమా వేశాలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు. వృద్ధులు కేసీఆర్‌ను తమ పెద్ద కొడుకుగా, ఆడబిడ్డలు మేన మామగా భావిస్తూ కారు గుర్తుకు ఓటు వేస్తా మంటున్నారు. ప్రజల ఆశీర్వాదం చూస్తుంటే భారీ మెజార్టీతో విజయం సాధిస్తాననే నమ్మకం ఉంది.

**నమస్తే: మీ విజయానికి దోహదపడే అంశాలు ఏవి?**

అనిల్ జాదవ్: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. పదేళ్లుగా అమలు చేస్తుండడంతో ఇంటింటికీ చేరాయి. కనీసం మూడు నుంచి ఏడు పథకాలు లబ్ధి పొందుతున్న కుటుంబాలు ఉన్నాయి. కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో సంతోషంగా ఉన్నారు. గ్రామాల్లో పేదల ఉపాధి మెరుగుపడింది. నేను 20 ఏండ్లుగా ప్రజలతో మమేకమవుతూ వారి కష్ట, సుఖాల్లో పాలు పంచుకుంటున్నా.

**నమస్తే : ప్రతిపక్షాల పరిస్థితి ఏంటి?**

**అనిల్ జాదవ్:** ప్రతి పక్షాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయి. నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు స్థానం లేదు. బీజేపీ అభ్యర్థి అధికారం కోసం పార్టీలు మారే వ్యక్తి. కాంగ్రెస్ పెద్దలు టికెట్లు అమ్ముకుంటున్నట్లు ఆ పార్టీ నాయకులు అంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వైఖరికి నిరసనగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటే. గ్రామాల్లో వారి ప్రచారానికి కనీస స్పందన లేదు. బీఆర్ఎస్ పథకాలను కాపీ కొట్టి ఆరు గ్యారెంటీలు అని కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రస్తుత ఎంపీగా ఉన్న బీజేపీ ఎంపీ సోయం బాపురావు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదు. రెండు పార్టీలు ఎంత తిరిగినా పట్టించుకోవడం లేదు.

**నమస్తే: గిరిజనుల పథకాలు ఏ మేరకు ఉపయోగపడుతాయి?**

అనిల్‌జాదవ్: బోథ్ నియోజకవర్గం ఎస్టీలకు రిజర్వు చేయబడింది. ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాల పాలనలో గిరిజనులు ఉపాధి లేక ఇబ్బందులు పడ్డారు. ఆదివాసీ గూడేలు, తండాలకు కనీస సౌకర్యాలు లేక అభివృద్ధికి నోచుకోలేదు. గిరిజనులు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న అటవీ భూములకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసింది. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నది. గిరివికాసం పథకంలో భాగంగా వ్యవసాయ భూములకు ఉచితంగా రూ.2.5 లక్షలతో బోరు, త్రీఫేజ్ కరెంటు, కరెంటు మోటరు సౌకర్యం కల్పిస్తున్నారు. గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం పది శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నది. గిరిజన గ్రామాలకు రూ.70 కోట్లతో ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించింది. గిరిజనుల జాతరలు, పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. గిరిజనులు బీఆర్ఎస్‌కు అండగా ఉన్నారు.

# బీఆర్ఎస్ వైపే యువత

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన శాంతినగర్ యువత, ప్రజలు
- గులాబీ గూటికి 500 మంది



కొండాజీ రాఘవేంద్ర చారికి పార్టీ కండువా కప్పుతున్న మంత్రి అల్లోల

నిర్మల్ అర్బన్, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుందని యువతంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.శాంతినగర్ కాలనీకి చెందిన బీజేపీ యువ నాయకుడు కొండాజీ రాఘవేంద్రచారి, యువకులు, మహిళలు, తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ చేరారు. వీరికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. గత పదేళ్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, కాలనీని అభివృద్ధి చేసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరానని రాఘవేంద్రచారి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుంటున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాలనీ ప్రజలంతా కలిసి కట్టుగా ఉంటూ కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో అదే ఉత్సాహంతో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతున్నదని, యువత దీనిని గ్రహించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, అల్లోల తిరుపతి రెడ్డి, వార్డు ఇన్‌చార్జి నితిన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్, కౌన్సిలర్ సంపంగి రవి, కోటగిరి అశోక్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై..

- బీఆర్ఎస్‌లోకి 200 మంది
- ఆదిలాబాద్ అభ్యర్థి జోగు రామన్న



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

ఎదులాపురం,నవంబర్ 9: ప్రభుత్వ పనితీరకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆ పార్టీ ఆదిలాబాద్ అభ్యర్థి జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టేలర్స్‌కాలనీకి చెందిన 200 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి, స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కాంగ్రెస్ సభలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. నాయకులు యాసం నర్సింగ్‌రావు, తూర్పాటి భూ మన్న సాజీ దోద్దీన్, బుట్టిశివకుమార్, తదితర లున్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిక

భైంసా, నవంబర్, 9: పట్టణంలో బుధవారం రాత్రి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. లోకేశ్వరం మండలానికి బీజేవైఎం మండలాధ్యక్షుడు అనిల్, ఉపాధ్యక్షుడు సందీప్, వారి అనుచరులు 200 మంది, రాయపూర్ కాండ్లి నుంచి బీజేపీ నాయకులు 20 మంది, వఠోలి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు 50 మంది, గోపాల్‌నగర్‌లో జైమాతాది యూత్ 30 మంది, కుంట ఏరియా నుంచి మైనార్టీ నాయకులు 30 మంది, సిద్ధార్థ నగర్ నుంచి మాజీ కౌన్సిలర్ గంగాధర్, గిరిధర్ జంగ్మే ఆధ్వర్యం లో 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, ప్రసన్నజిత్ ఆగ్రే, తదితరులున్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న సిద్ధార్థ నగర్ వాసులు



ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన సాయిలింగి యువకులు

తాంసి(తలమడుగు), నవంబర్ 9: బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామానికి చెందిన స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సాయిలింగి బీఆర్ఎస్ గ్రామ కమిటీ నాయకులు గ్రామంలోని సాయిబాబా ఆలయంలో అనిల్ జాదవ్ భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పోచన్న, రాంకిషన్, ప్రమోద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరో రోజు.. 46

- ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాల్లో ఐదు నియోజకవర్గాలకు కలిపి నామినేషన్ల సంఖ్య

ఎదులాపురం,నవంబర్ 9: ఆదిలాబాద్ నియోజకవర్గానికి గురువారం 10 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు అన్నం దేవేందర్, ఎల్చుర్వార్ సత్యనారాయణ, ముండే ప్రవీణ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థులు తక్బిడే పండిత్‌రావు, కలమడుగు విజయ్ కుమార్, గడ్డం సాయి మౌనారెడ్డి, గెడాం జనార్దన్, భారత చైతన్య యువజన పార్టీ నుంచి గుడిపెల్లి జ్ఞానేశ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంది శ్రీనివాస్ , డీఎస్పీ పార్టీ అగ్గిమల్ల గణేశ్ నామినేషన్ దాఖలు చేశారు.

బోథ్, నవంబర్ 9: బోథ్ నియోజకవర్గానికి ఎనిమిది నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. బీజేపీ అభ్యర్థిగా సోయం బాపురావ్ మూడు సెట్ల నామినేషన్లు, కాంగ్రెస్ అభ్యర్థిగా అడె గజేందర్ ఒక సెట్ నామినేషన్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జాదవ్ అనిల్ కుమార్ తరపున రెండు సెట్ల నామినేషన్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి ఉయికే ఉమేష్ ఒక సెట్ నామినేషన్, రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ అభ్యర్థి ఉయిక హీరాజీ ఒక సెట్ నామినేషన్, స్వతంత్ర అభ్యర్థులుగా జాదవ్ బొజ్జానాయక్, తొడసం ధనలక్ష్మి, ఒక్కో సెట్ నామినేషన్లతోపాటు మొదటగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన వన్నెల అశోక్ తరపున ఆ పార్టీ నాయకులు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

ఉట్నూర్, నవంబర్ 9: ఖానాపూర్ నియోజకవర్గంలో 9 నామినేషన్లు పడ్డాయి. బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ 3 సెట్లు, బీజేపీ అభ్యర్థి రాథోడ్ రమేశ్ రెండ్ సెట్లు, కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు అనుచరులు ఒక సెట్, ఇండిపెండెంట్ అభ్యర్థులు మోహన్, జాదవ్ రవి కిరణ్, బీఎస్పీ నుంచి రాథోడ్ కళ్యాణ్ నామినేషన్లను ఆర్డీవో జీవాకర్‌రెడ్డికి అందించారు.

నిర్మల్ టౌన్, నవంబర్,9: నిర్మల్ నియోజక వర్గంలో గురువారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రత్న కళ్యాణి ఆధ్వర్యంలో నామినేషన్లు స్వీకరించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి 4 సెట్లు, బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థి గొర్రె రాజన్న, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి రవీందర్ రామగిరి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కూచాడి మాధురి రావు ఒక్కో సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

ముథోల్, నవంబర్, 9 : ముథోల్‌లో అసెంబ్లీ ఎన్నికలకు 8 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోమల్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా విఠల్ రెడ్డి, ఇండియా ప్రజా పంథ్ పార్టీ నుంచి విజయ్, స్వతంత్ర అభ్యర్థులుగా జాదవ్ దేవిదాస్, బద్దం భోజారెడ్డి, ఆలిండియా బ్లాక్ ఫాండర్ పార్టీ నుంచి బద్దం భోజారెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ కాసం రాజు దాఖలు వేసినట్లు ఆయన తెలిపారు.